

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

## విధుల్లో ఉన్నవారికే పోస్టల్ బ్యాలెట్

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 1: విధుల్లో ఉన్న సిబ్బందికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఇవ్వనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 60 ప్రకారం ప్రత్యక్షంగా ఓటు వేయడానికి వీలులేని వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం పోలింగ్‌కు పది రోజుల మందే రిటర్నింగ్ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర సేవ విభాగాలకు చెందిన వారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన ఐదు రోజుల్లోపు ఫారం-12డి సమర్పించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పొందాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, THADEPALLI NAVEEN KUMAR (OLD NAME) S/O THADEPALLI ADINARAYANA SHARMA R/O H.NO. 22-8-17, BALAJI NAGAR, DOCTORS COLONY-2, WARANGAL T.S. HERE BY DECLARE THAT I HAVE CHANGED MY NAME TO THADEPALLI NAVEEN KUMAR SHARMA (NEW NAME).
NTW-974

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

BUSINESS OFFER
★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# రేపటి నుంచే నామినేషన్లు

- **ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**
- **భూపాలపల్లి ఆర్వో ఆఫీసులో నామినేషన్ల పత్రాల స్వీకరణ**
- **అభ్యర్థితో పాటు నలుగురికి అనుమతి**
- **పోలీసుల బందోబస్తు**




భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో కార్యాలయం

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 1(నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికలకు రేపటి (శుక్రవారం) నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కానుంది. భూపాలపల్లిలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు అధికారులకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం(108) రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. హెల్ప్ డెస్క్‌లకు ప్రత్యేక గదులు, సిబ్బంది నియమించారు. ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నామినేషన్లకు సంబంధించి సమర్పించాల్సిన ఆస్తుల వివరాలు, అఫిడవిట్లపై కలెక్టర్ భవేశ్‌మిశ్రా అవగాహన కల్పించారు. రూ.40లక్షలలోపే ఎన్నికల ఖర్చులు ఉండాలని సూచించారు. నామినేషన్ పత్రాలతో పాటు అఫిడవిట్లు, ఎన్నికల ఖర్చుల పత్రాలను సమర్పించాలని కలెక్టర్ ఇప్పటికే సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో భూపాలపల్లి, గణపురం, శాయంపేట, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాల్లో ఏఆర్వో కార్యాలయాలను ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడిన గోరికొత్తపల్లి మండలానికి సంబంధించి ఎన్నికల ప్రక్రియ రేగొండ ఏఆర్వో కార్యాలయం నుంచే జరగనుంది.

### సిబ్బంది నియామకం

రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియకు జిల్లా ఎన్నికల అధికారి ఇప్పటికే సిబ్బందిని నియమించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తొమ్మిది మంది సిబ్బంది ఉంటారు. ఇందులో చిట్యాల, గోరికొత్తపల్లి, భూపాలపల్లి తహసీల్దార్లతో పాటు భూపాలపల్లికి చెందిన ఎలక్షన్ డీటీ, సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, ఇద్దరు ఆఫీస్ సబార్డినేట్లు ఉంటారు. ఈ నెల 3న ఉదయం 11గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రకియ మొదలై మధ్యాహ్నం 3గంటలకు ముగుస్తుంది. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13న పరిశీలన, 15న ఉపసంహరణ తుది జాబితా ప్రకటన, 30న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన తర్వాత అభ్యర్థులకు ఎన్నికల నియమావళికి సంబంధించిన 8 రకాల పుస్తకాలను అందజేస్తారు. ఈ నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సిబ్బందికి కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.



### అభ్యర్థితో నలుగురికి అనుమతి : డీఎస్పీ రాములు

ఈ నెల 3న నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్నందున, ఇందుకు సంబంధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. డీఎస్పీలతో పాటు సీఐలు, ఎస్సైలు, సెంట్రల్ ఫోర్స్ 3 నుంచి 10వ తేది వరకు ఆర్వో ఆఫీస్ వద్ద బందోబస్తు నిర్వహిస్తాం. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి 100 మీటర్లలో బారికేడ్లు ఏర్పాటు చేయనున్నాం. అభ్యర్థులు ర్యాలీలు, ప్రచారాలు నిర్వహించకూడదు. 100 మీటర్ల నుంచి కార్యాలయానికి మూడు వాహనాలను అనుమతిస్తాం. మూడు వాహనాల్లో అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే లోపలికి అవకాశం కల్పిస్తాం.

# కాంగ్రెస్‌వి హత్యా రాజకీయాలు

- **బీఆర్ఎస్‌ను దెబ్బ తీయడం ఎవరితరం కాదు**
- **నాగజ్యోతి గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి**
- **పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు**

ఏటూరునాగారం, నవంబర్ 1 : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గూండాయిజం, హత్యారాజకీయాలు మొదలవుతాయని, ఇందుకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడే నిదర్శనమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం బొడ్రాయి సెంటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 200 మందితో ఇంటింటా ప్రచారం చేశారు. వ్యాపారులు, వారి కుటుంబ సభ్యులను కలిసి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బొడ్రాయి నుంచి రామాలయం, గౌడకాలనీ, సాయిబాబా గుడి వరకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను దెబ్బతీయాలని కాంగ్రెస్ చేస్తున్నదని, అది ఎవరితరమూ కాదన్నారు. అలాంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ గడ్డపై నుంచి బడే నాగజ్యోతి అత్యధిక మెజార్టీతో గెలిచి గులాబీ జెండా పట్టుకుని అసెంబ్లీలో తప్పకుండా అడుగు పెడుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను సీఎం దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ మంజూరు చేశారని, అలాగే అగ్నిమాపక కేంద్రాన్ని కూడా మంజూరు చేసినట్లు వివరించారు. ప్రధాన రహదారి కోసం రూ.2కోట్లు మంజూరయ్యాయన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టినవి కాకుండా అనేక పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్నదని తెలిపారు.



మ్యానిఫెస్టో పత్రాలతో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, నాయకులు

### బీఆర్ఎస్‌లో చేరిన భవన నిర్మాణ కార్మికులు

మండలంలోని భవన నిర్మాణ కార్మికులు బుధవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారావు, రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వంద మంది కార్మికులు కారుకు జైకొట్టారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, ఎంపీపీ అంతటి విజయ, ఎంపీటీసీ కోట నర్సింహులు, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ ఖాజా పాషా, యూత్ మండల అధ్యక్షుడు పర్వతాల రమేశ్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి చిట్టిబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, కాత యాదగిరి, చిప్ప నాగరాజు, కాకులమర్రి భాస్కర్‌రావు, కోనేరు నగేశ్, కాకులమర్రి ప్రదీప్‌రావు, వలీబాబా, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్కే సర్వర్, సంఘం నాయకులు బట్టు వెంకటేశ్వర్లు, బోట రమణయ్య, పెయ్యాల కృష్ణ, వావిలాల గాంధీ, మండల నాగరాజు, షరీఫ్, హుస్సేన్, చిన్న రాములు, రామకృష్ణ, సత్యనారాయణ, బాబు, కుమ్మరి పోషాలు, శరత్, ధర్మయ్య, నర్సింగరావు, సతీశ్, శ్రీధర్, రమేశ్, వావిలాల సామియల్ పాల్గొన్నారు.



టైలర్‌ను ఓటు అభ్యర్థిస్తున్న లక్ష్మీనర్సింహారావు